నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 03 అక్టోబర్ 2024 | పేజీలు 8



## గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

**నెల్లూరుసిటీ, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని నగరంలోని గాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, హర్ష, పద్మావతిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాత్మునికి నివాళులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ చేసిన సేవలను కొనియడారు. సాధికారత చేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





## నైపుణ్య శిక్షణ ద్వారా
# మంచి జీవితం

- ఎంపీ వేమిరెడ్డి
- గాంధీ జయంతి సందర్భంగా నెల్లూరు సెంట్రల్ జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్, ఎస్పీ
- వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి ఖైదీల పనితీరుకు అభినందనలు

***నెల్లూరు కలెక్టరేట్/క్రైం, మేజర్‌న్యూస్ :***

వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా భవిష్యత్తులో మంచి జీవితం ఉంటుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు సమీపంలోని కేంద్ర కారాగారంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జైలు వద్దకు చేరుకున్న ఎం.ఎకి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి సెంట్రల్ జైలులో నిర్వహిస్తున్న ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీలు తయాలు చేసిన వస్తువులను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జైలులో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, అది మన జీవితంతో భాగం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 66 లక్షల మొక్కలు నాటించిందన్నారు. తప్పులు ఎవరూ కావాలని చేయరని, క్షణికావేశంలో అనుకోకుండా కొన్ని జరుగుతుంటాయన్నారు. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగితేనే మంచి జీవితాన్ని జీవించగలరని తెలిపారు. మనం ఎదగడానికి అనేక అవకాశాలు బయట ఉన్నాయని, ఇక్కడ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. వీటి ద్వారా -మిగతా 2లో



### మహాత్ముని స్ఫూర్తితో..
## స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి

**జాతిపితకు నివాళులర్పించిన మేయర్, కమీషనర్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, స్వచ్ఛ నెల్లూరు సాకారానికి నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని మేయర్ స్రవంతి, కమీషనర్ సూర్యతేజలు తెలిపారు. గాంధీజీ 155వ జయంతి పురస్కరించుకుని బుధవారం కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమీషనర్ మాట్లాడుతూ.. మహాత్ముని ఆశయాలను కొనసాగించడం ప్రతిఒక్కరు బాధ్యతగా భావించాలని, అహింసాయుతమైన గాంధీజీ అడుగు జాడల్లోనే దేశం సమోన్నత ఖ్యాతిని పొందుతుందని వివరించారు. అదేవిధంగా మహాత్ముని ఆశయాలతో రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ అభియాన్ కార్యక్రమం నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా జరిగేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందిల సమిష్టి సహకారంతో భవిష్యత్తులో కార్పోరేషన్ మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుందని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సత్తార్‌బాషా, నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### నేటి నుంచి
## దసరా మహోత్సవాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లావ్యాప్తంగా పలు అమ్మవారి దేవస్థానాల్లో దసరా శరన్నవరాత్రుల మహోత్సవం గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో దేవాలయాలను విద్యుత్ దీపాలంకరణలు చేశారు. అలాగే ప్రతిరోజూ ఒక్కో అవతారంలో అమ్మవారిని అలంకరించనున్నారు. ఆయా దేవాలయాల్లో ఆలయ కర్తలు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే

# జాతిపితకు అసలైన నివాళి

**కలెక్టర్ ఆనంద్**



***నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :***

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే జాతిపిత మహాత్మా గాంధీజీకి అసలైన నివాళి అవుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతి స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమాన్ని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, ఇతర అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూజ్య బాపూజీ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఆహుతులతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. గత 15 రోజుల నుండి జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ప్రజలందరి సహకారంతో చక్కగా నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలోని పదివేల ఆవాసాల్లో గుర్తించిన చెత్త, మురికి కూపాలను 4 వేల మంది కార్మికులు సేవలను ఉపయోగించుకుంటూ లక్ష మంది ప్రజల భాగస్వామ్యంతో

## వైసీపీ అనుబంధ సంఘాల సమావేశానికి
## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి హాజరు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం తాడేపల్లిలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ సంఘాలకు నిర్వహించిన సమావేశానికి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో వైఎస్ జగన్ మొత్తం 22 విభాగాలకు సంబంధించి - మిగతా 2లో

# ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన డీఈఓ రామారావు

**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయనగరంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో నిర్వహించే 20వ విద్య వైజ్ఞానిక రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రామారావు బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ రామారావు మాట్లాడుతూ.. ఏపీటీఎఫ్ 80 సంవత్సరాలుగా విద్యారంగ పరిరక్షణకు పాటుపడుటమన్నది గొప్ప విషయమని, ఈ మహాసభలు విజయనగరంలో ఆకాంక్షిస్తున్నట్లుగా అందరం కలిసి విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా నుండి ఎక్కువ మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరా



రు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు సయ్యద్ రియాజ్, పిచ్చిబాబు, సిహెచ్ రాజశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, రత్నయ్య, రామసుబ్బారెడ్డి, రవి, రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, గురవయ్య, సురేష్, నరసింహులు, సూరిబాబు, ఏపీఓ సుధీర్ బాబు, సీఎం పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గాంధీ జయంతి పురస్కరించుకొని వింజ మూరు జీబీకేఆర్ ఎస్‌టి కాలనీలో డాక్టర్ మాసిలామని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వంద మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. గాంధీ జయంతి రోజు పేదలకు వైద్య సేవలు అందించడం వైద్య శిబిరాన్ని ఎక్కువ మంది విచ్చేసి సద్వినియోగపర్చుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జూపల్లి రాజారావు, ప్రీతిక, మాసిలమని సిబ్బంది ఉన్నారు.

## సాగరంలో 50 మద్యం బాటిళ్లు స్వాధీనం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంత సాగరంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న 50 మద్యం బాటిళ్లను ఎస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి స్వాధీనం చేసుకున్నారు. మస్యం మహేష్ అనే వ్యక్తి మద్యం బాటిళ్లను అక్రమంగా వేరే ప్రాంతానికి తరలిస్తున్నారన్న సమాచా రం అందుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి వెళ్లారు. పోలీసుల రాకను గమనించిన వ్యక్తి సంచిలో ఉన్న బాటిళ్లను అక్కడే వదిలి వెళ్లారు. అతన్ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నైపుణ్య శిక్షణ ద్వారా మంచి జీవితం




(మొదటి పేజీ తరువాయి)

బయట ఉత్తమ జీవితం జీవించేందుకు అవ కాశం ఉందన్నారు. అదేవిధంగా సెంట్రల్ జైలులో ఖైదీల సంక్షే మం కోసం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, గత పాతికేళ్లుగా ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఖైదీల సౌలభ్యం కోసం రూ.5 లక్షల విలువైన 15 కొత్త టీవీలు అందిస్తున్నామని వివరించారు. జైలులో ఉన్న ఖైదీలందరూ తమకు ఆసక్తి ఉన్న ఏదో ఒక వృత్తి నేర్చుకుంటే జైలు నుంచి విడుదలైన తర్వాత స్వయం గా ఉపాధి పొందవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. జైలులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొ న్నారు. శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత ఖైదీలందరూ సమాజంలో తమ కుటుం బాలతో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సత్ప్రవర్తనతో జీవించాలని ఎస్పీ కృష్ణకాంత్ ఆకాంక్షించారు. ఖైదీల సంక్షేమం కోసం ఎప్పుడూ కట్టుబడి ఉంటామని వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జైల్ సూపరింటెండెంట్ రాజారావ్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందిం చారు. కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రాజారావ్, నేతలు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘనంగా నివాళులు

### నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బాల అంకిరెడ్డి




**సంగం, మేజర్‌న్యూస్ :** గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గోగుల బాల అంకిరెడ్డి కోరారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాల అంకిరెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీని నేటి యువత ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. దేశ స్వాతంత్రంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. అదేవిధంగా క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ కీలక పాత్ర పోషించి దేశం కోసం ఎంతో శ్రమ పడ్డారని తెలిపారు. ఎన్నో ఉద్యమాలు గాంధీజీ కీలక పాత్ర పోషించి దేశాన్ని కాపాడారని తెలిపారు.

## వైసీపీ అనుబంధ సంఘాల సమావేశానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి హాజరు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యవర్గ కమిటీలను, జిల్లా కమిటీలను, నియోజకవర్గ కమిటీలను, మండల స్థాయి కమిటీలను మూడు నెలల్లోపు ఏర్పాటు చేసుకొని పార్టీని పటిష్ట పరచాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయి కమిటీలను వారం రోజుల్లోపు వేయాలని. జిల్లా కమిటీలను. నగర కమిటీలను. అక్టోబర్ నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. మండల స్థాయి, నియోజకవర్గస్థాయి కమిటీలను నవంబర్ చివరి నాటికి వేయాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవుతున్నందున దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని కమిటీలు పటిష్టంగా పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యారంగానికి సంబంధించి గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేసేందుకు సమాయత్తం అవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం పట్ల ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందన్న విషయం అందరికీ తెలిసిందేనని, అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడు పనులు నిలిపివేయడం.. ఇలా అనేక సమస్యల విషయంలో ప్రజల పట్ల ప్రభుత్వా న్ని ప్రశ్నించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే జాతిపితకు అసలైన నివాళి




(మొదటి పేజీ తరువాయి)

శుభ్రపరిచామన్నారు. ఇందులో తమ సహాయ సహకారాలు అందించిన మున్సిపల్, పంచా యతీరాజ్, విద్యాశాఖల సిబ్బందితోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం అపూర్వమన్నారు. 2014లో స్వచ్ఛ భారత్‌మిషన్ ప్రారంభమైనప్పటి నుండి పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా ఘనమైన చరిత్రను సొంతం చేసుకుందన్నారు. ముఖ్యంగా గ్రామా ల్లో బహిరంగ బహిర్భూమికి ఆస్కారం లేకుండా టాయి లెట్స్ నిర్మాణంచేయడమే కాకుండా వాటిని ఉపయో గించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రజలు, స్వచ్ఛంద సంస్థల వారికి తమ కృతజ్ఞతలన్నారు. ఇది ఒక పునాదిగా చేసుకొని భవిష్యత్తులో ఎక్కడా చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచన ప్రజలందరి మనసుల్లో ఉండాలన్నారు. కేవలం పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతని భావించకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు.

జేసీ కార్తీక్ మాట్లాడుతూ.. జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అందరికీ ధన్యవాదాలని, ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, పరిశుభ్రతా ప్రాధాన్యం అందరు గుర్తిం చాలన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అధికార వికేంద్రీకరణతోపాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ అటువంటి సంకల్పం తీసుకోవాలన్నారు.

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ.. స్వాతంత్రానంతర భారతదే శంలో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని గాంధీజీ కలలు గన్నారని, అటువంటి జాతిపిత స్ఫూర్తిని అందరు అలవర్చుకోవాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక జీవన విధానంగా అందరూ మార్చుకోవాలన్నారు. మన ఒంటి ని , ఇంటిని, వీధిని, నగరాన్ని , రాష్ట్రాన్ని , దేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తే మన జీవన శైలిలోనే మార్పు వస్తుందన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం, పరిశుభ్ర వాతావరణంతో మరణాలు సైతం తగ్గాయని ప్రపంచ స్థాయి సంస్థలు కూడా గుర్తించాయన్నారు. గత 15 రోజులుగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కార్మికులు తమ సేవలను విశేషంగా అందించారన్నారు. అదేవిధం గా ఇటీవల జరిగిన విజయవాడ వరద సహాయ కార్యక్రమాల్లో నెల్లూరు జిల్లా నుండి 600 మంది పారిశుద్ధ్య కార్మికులు వెళ్లి తమ ఘనమైన సేవలను అందించారన్నారు. అటువంటి పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సన్మానించు కోవడం సంతోషకరమన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో విశేష సేవలు అందిం చిన ఎంపీడీవోలు శ్రీధర్, నగేష్ కుమారి, విజయ అలాగే ఈవోపీఆర్డీలు వీరేంద్ర, మహేశ్వరి, గోపి శ్రీనివాస్‌లను మెమెంటోలతో జిల్లా కలెక్టర్ సత్కరిం చారు.

అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య విభాగం అధికారులను సత్కరించారు. అలాగే జిల్లాలోని పంచాయతీల్లో ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు శ్రమదాన్ అవార్డులు ప్రధానం చేశారు. చివరగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. తొలుత గాయత్రి డాన్స్ స్కూలు వారిచే గణపతి స్వాగతం, గాంధీ వేషధారణతో రఘుపతి రాఘవ రాజారాం, స్వచ్ఛతే జయతే అంటూ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు చేసిన నృత్యరూపకం, వాత్సల్య అనాధ పాఠశాల విద్యార్థుల కోలాటం, కూచిపూడి గ్రామం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన నందికేశ్వర కళాక్షేత్రం వారి నమో భారతం అంటూ చేసిన నృత్యం, గురుకృప కళాక్షేత్రం వారిచే చేసిన మహిషాసుర మర్దిని నృత్య రూపకం అందరినీ అలరించాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నంత సేపు స్టేజ్ వెనుక వైపున గాంధీజీ వేషధారణలో ఉన్నటువంటి జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థి దినేష్ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సీఈవో ఖాదర్ బాషా, సర్వశిక్ష ఏపీఓ ఉషారాణి, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు గంగాభవాని, హేనా సుజన్‌లతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ రామకృష్ణ, సిహెచ్ రమణయ్య, పీవీ సర్వారెడ్డి, శివప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో గాంధీజీ 155వ జయంతి వేడుకలను నిర్వహించనున్న తరుణంలో జాతీయ స్వచ్ఛత వక్షోత్సవాలను పురస్కరించుకుని స్వచ్ఛ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల లో నేటితో ముగిసింది. మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఇందులో భాగంగా బుధవారం కళాశాలలో విద్యార్థిని విద్యార్థులచే జాతీయ సేవా పథకం ద్వారా యువతను చైతన్య పరుస్తుందని, గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యానికి, జాతీయ సేవా పథకంతో విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని, నేటి గ్రామాల అభివృద్ధి రేపటి దేశానికి పట్టు కొమ్మలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకొని వ్యవసాయ కోర్సు చదువుతున్న మీరు మీ గ్రామాలలో రైతు సేవ కేంద్రాల దగ్గర రైతులకు వ్యవసాయ రంగంలో తగు చూచనలు మెలకువలతో కూడిన సేవలందించాలని విద్యార్థులు నిర్వహించవలసిన తమ బాధ్యతలను తెలిపారు. అంతేకాకుండా ఆఖరి రోజున స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటడం ప్రాంగణాన్ని శుభ్రపరచడం ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దటం వంటి విషయాలలో విద్యార్థిని విద్యార్థులు భాగస్వాములు కావడం కీలకంగా ఉందని వ్యాఖ్యానించారు భవిష్యత్తులో




సానిటరీ అండ్ బ్యూటిఫికేషన్ జాతీయ సేవా పథకం వారితోనే మరిన్ని మంచి కార్యక్రమాలు క్యాంపస్‌లో విద్యార్థుల కోసం చేయడానికి నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి రమేష్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంతో చేస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపికృష్ణ డాక్టర్ సునీత డాక్టర్ నారాయణస్వామి డాక్టర్ కిషన్ తేజ డాక్టర్ బాలచందర్, బోధ నేతర సిబ్బంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి సభ్యులు ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమసిన్హా హాజరయ్యారు. ఖైదీలకు కొన్ని చట్టాలను గాంధీజీ చేపట్టిన హంస వాదనను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని జనజీవన స్రవంతిలో కలవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబెర్ ఐ. సాయిప్రసాద్, న్యాయవాదులు ఎస్.ఎక్స్. కెనడి, కె.మనోజ్ఞ లోకదాలకు మెంబర్ ఎం. మాలకొండ రెడ్డి, సూపర్డెంట్ చిన్న సుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కావలి కోర్టు ప్రాంగణంలో గాంధీ జయంతి సందర్భంగా కోర్టు పరిశ్రమ ప్రాంతాలను న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది కలిసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుధాకర్, విక్రమసిన్హా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జయప్రకాష్, న్యాయవాదులు శేష ప్రసాద్, కెనడి, వై.వెంకటేశ్వర్లు, ఐ.సాయిప్రసాద్ పిఎస్. మూర్తి ఎంఎస్ కిరణ్, పిఎల్ఎన్ రెడ్డి, సురేష్, వై.అరుణ్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మద్యం పాలసీ వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పొదలకూరు సర్కిల్ పరిధిలో 17 షాప్ లకు గెజిట్ విడుదల చేశామని వీటికి సంభందించిన అప్లికేషన్లను ఈనెల 1 నుండి 9వ తేది వరకు జిల్లాలోని అన్ని ఎక్సైజ్ స్టేషన్‌లో అప్లికేషన్‌లు తీసుకుంటారని పొదలకూరు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేయొచ్చనన్నారు. ప్రతి షాప్ కు 2లక్షలు డిపాజిట్ చేయాలి, ఇది రీ ఫండ్ కాదని అప్లికేషన్‌లు వెరిఫికేషన్ అనంతరం లాటరీ ద్వారా షాప్‌లు కేటాయిస్తామన్నారు. ఈ లాటరీ ఈనెల 11వ తేదిన నెల్లూరులోని కస్తుర్బా కళాక్షేత్రంలో జరుగుతాయన్నారు. సర్కిల్ పరిధిలో 17 షాప్‌లు పొదలకూరు మండలంలో 6, చేజర్లలో 3, సైదాపురంలో 4, రాపూరులో 4 షాప్‌లు వుంటాయన్నారు. ఈషాపులు ఎక్కడైనా పెట్టుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కలివెలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ మండలం ఉపాధ్యక్షులు వెడిచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశమే కాదు ప్రపంచం మొత్తం గాంధీజీని మహాత్మా అని సంబోధిస్తారని అన్నారు. మహాత్ములు ఏ రంగంలో ఉన్న స్వార్థం లేకుండా సమాజం కోసం కృషి చేస్తారని కొనియాడారు. ఎన్ని తరాలు గడిచిన మహాత్ములను గుర్తు చేసుకుంటూనే ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నీలిమ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళా శాల అధ్యానకులు, విద్యార్థులు పట్టణంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల వద్ద నుంచి పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం మాన వహారం ఏర్పాటు చేశారు. శివాలయం, మార్కెట్, పోలీసు స్టేషన్, పంచాయతీ బస్టాండ్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ చెత్తాచెదారాలను తొల గించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల పరిశు భ్రతకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకరించాలన్నారు. కార్య క్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటసుబ్బయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మేము ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకున్నాము..

# మాకు రక్షణ కల్పించండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఇందిరమ్మ కాలనీవాసులు సిరి మల్లి ఏడుకొండలు, తన్నీరు మౌనిక కల్యాణిలు రక్షణ కల్పించాలని కోరారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తాము నెల్లూరు ఇంది రమ్మ కాలనీ వాసులని, 8 సంవత్సరాల నుండి ఒకరినొకరు ఇష్టపడుతు న్నామని తెలియజేశారు. ఇరువురి కులాలు వేరు అయినందున, మా ప్రేమ ఇష్టం లేని తల్లిదండ్రులు ఇబ్బంది పెడుతున్నారు. వయసు రీత్యా మేజర్లు అయిన వీరిద్దరూ 2024 సెప్టెంబర్ 28న, తెలంగాణ జనగామ జిల్లాలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వివాహం చేసుకున్నామ న్నారు. అమ్మాయి తల్లిదండ్రులు, నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో అబ్బాయి మీద కంప్లయింట్ ఇవ్వగా, మేము ఇష్టప్రకారమే వివాహం చేసుకున్నామని, తల్లిదండ్రుల నుండి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, నెల్లూరు రూరల్ సీఐను వారు కోరారు. అనంతరం వారు నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి, రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

## వింజమూరులో ఘనంగా గాంధి జయంతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని స్థానిక టీడీపీ కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరదేశాలలో భారత దేశం యొక్క గొప్పదనం గురించి తెలియజేసిన నాయకుడు గాంధీజి అని చెప్పారు ఆంగ్లేయుల పాలన నుండి అహింసా ఆయుధంగా శాంతియుతంగా 'పోరాడి బ్రిటీషు వారిని ఎదిరించి భారతదేశం నకు స్వాతంత్ర్యంను సాధించి చరిత్ర లోనే గొప్ప వ్యక్తిగా జాతిపితగా నిలిచిన మహానీయులని నేటి యువత ఆయన చూపిన మార్గంలోనే నడవాలని ఆయన మనందరికి ఆదర్శప్రాయుడు అని తెలిపారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## జాతిపిత బాపూజీకి ఘనంగా నివాళులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సత్యం, అహింస ఆయుధాలుగా స్వరాజ్యం సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ స్వేచ్ఛ వాయువులు ఒకరి సొత్తు కాదని అందరికీ వాటిపై హక్కు ఉందని, స్వాతంత్రం అనంతరం కూడా ముస్లిం మతస్థుల కోసం నిరాహారదీక్ష చేసి మతసామరస్యం చాటిన మహనీయుడు గాంధీ జీ.. అని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కృషి చేసిన సామాజిక వేత్త, గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే దేశం అభివృద్ధి పడుతుందని తెలియజేసిన వ్యక్తి మహాత్మా గాంధీ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి పెంచల శ్యామ్, ఉపాధి హామీ పథకం ఏపీవోలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 155వ గాంధీజీ జయంతి వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 155వ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మాంగాటి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులోని గాంధీ బొమ్మ వద్ద గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి సూచించిన విధంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు బాపూజీ జయంతిని గౌరవ భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళు లర్పించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఆయన మాట్లాడుతూ.. గాంధీ కన్న కలలు సుభిక్షమైన భారతదేశ సాధనలో కులమతాలకు అతీతంగా ముందుకు సాగాలని, ఎల్లప్పుడూ సత్యం అహింసను సమర్థించి సార్వభౌమ దేశం కోసం పోరాడడానికి ఏకత్వంగా మన దేశాన్ని స్వాతంత్రం వైపుకు భారతీయులను నడిపించి స్ఫూర్తిదాయకంగా నిలబడిన గొప్ప వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడేందుకు మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసు కోవాలని గోపాల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సత్యం ప్రేమ అహింసా ఆయుధాలుగా రాహుల్ గాంధీ, గాందేయవాదంతో భారతదేశం అభివృద్ధి చెందిన సుసంపన్న దేశంగా చేయాలనే ఉద్దేశంతో దేశమంతా కాలి నడక ద్వారా భారత జూడో యాత్ర చేపట్టిన వ్యక్తి కాంగ్రెస్ అధినాయకుడుగా ఉండటం భవిష్యత్తు తరాలు గర్వించదగ్గ విషయమని తెలిపారు. గత పది సంవత్సరాలుగా దేశంలో కుల మతాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపికి దేశాన్ని ఏకత్వం వైపు నడిచేలా మంచి మనసు ప్రసాదించాలని కుట్రలు పన్నే శక్తుల నుంచి దేశాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని రక్షించాలని మతసామరస్యం కాపాడాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు అనంతరం కాంగ్రెస్ శ్రేణులు గాంధేయ వాదంతో పార్టీ పటిష్టంగా ఉండేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తమటం వెంకట నర్సింహులు, వేటూరి శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫయాజ్, మోహన్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జ్ కే.సంజయ్ కుమార్ (అడ్వకేట్), తిరుపయ్య మాజీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్, పప్పర్తి గణేష్,




మల్లి కిషోర్‌రెడ్డి, మోహన్ ఎస్సీ సెల్, ఫజలుద్దీన్, ఇర్ఫాన్ యూత్ సెక్రటరీ, ఎస్‌వి సుబ్బారావు, సయ్యద్ నసీమా స్టేట్ మహిళ సెక్రటరీ, సుజాత సేవాదళ్, యుగంధర్ యోగ హితేంద్ర సాగర్, చాంద్ భాషా కిషోర్ నాగిరెడ్డి రాజేష్ పి.మస్తాన్ షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, తిరువీధి ప్రసాదు,, జనిగర్ల మనోహర్ మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే గాంధీ మార్గాన్ని అవలంబిస్తూ కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కావలి కనకపట్నం అయ్యే దిశగా కావలిలో ఎమ్మెల్యే కావ్య ఆధ్వర్యంలో అభివృద్ధి రోజురోజుకు పరుగులు తీస్తున్నాయని తెలిపారు. కావలి నియోజకవర్గంలోనే ప్రజలు ఎల్లప్పుడూ శాంతిలతో ఉండాలని ప్రతి క్షణం వారి సమస్యల కోసం నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** గాంధీ 155వ జయంతి సందర్భంగా కావలి ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు, ఆర్య వైశ్యులు స్థానిక ట్రంకు రోడ్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తట్టు వర్తి రమేష్ మాట్లాడుతూ.. గాంధీజీ మూల ఆయుధాలు అయినటువంటి సత్యము అహింస మార్గమున అందరూ పయనించాలని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గాంధీజీ చూపిన మార్గంలో అందరూ పైనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరీ, ప్రోగ్రామ్ కన్వీనర్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పలు ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్, తహసిల్దార్, ఎండీఓ, ఎంఈఓ కార్యాలయాలలో గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గాంధీ మహాత్ముని జాతిపితగా పిలుచుకుంటు న్నామని ఇది మన భారత జాతికే గర్వకారణమని తెలిపారు. సత్యం అహింస శాంతి ఆయుధాలుగా చేపట్టి బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహా వ్యక్తిగా కొనియాడ పడుతున్నారని వారు ఉన్నారు. భారతదేశం

## ఘనంగా గాంధీ జయంతి

స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహిస్తూ అనేక ఉద్యమాలను నడిపిస్తూ సత్య అహింసలతో బ్రిటిష్ వారికి ఎదు రెడ్డి నిలిచి పోరాడిన మహా వ్యక్తిగా కొనియాడ పడుతున్నారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలను ఐక్యం చేసి ఒకే త్రాటి పై నడిపి అనేక విధాలైన ఉద్యమాలను చేపట్టారన్నారు. దండి శాసనోల్లంఘన సహాయ నిరాకరణ విదేశీ వస్తు బహిష్కరణ తదితర ఉద్యమాలను నడిపి వీటన్నిటికంటే ముఖ్యమైన క్విట్ ఇండియా గో బ్యాక్ సైమన్ తదితర ఉద్యమాలకు జాతీయ నాయకులతో కలిసి ముందుండి పోరాడిన యోధుడిగా ఆయన నిలిచారన్నారు. అనేకమార్లు జైలు శిక్ష అనుభవించి దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టడంలో ప్రముఖ పాత్ర వహించి స్వాతంత్ర్యాన్ని సాధించి భారత ప్రజలకు అందించిన జాతిపితగా నిలిచిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని మనం సాధించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎన్ వెంకట్రావు, తహసిల్దార్ సుభద్ర, ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరాజు, ఎంఈఓ మస్తాన్వలి, ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి : సీఐ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటోలు నడుపుకోవాలని సీఐ ఎన్.వెంకట్రావు సూచించారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆటోలో డ్రైవర్ల పక్కన ప్రయాణికులకు కూర్చోబెట్టుకోకూడదన్నారు. ప్రయాణికులను పరిమితికి మించి ఆటోలో ఎక్కించకూడదన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో 'స్వచ్ఛ భారత్ దివస్'



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని కృష్ణపట్నం బీచ్‌లో 'స్వచ్ఛ భారత్ దివస్' సముద్ర పరిసరాల శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు హాజరై, గౌరవ అతిథులుగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంస్థ, ఐసీజీఎస్ కృష్ణపట్నం కమాండింగ్ ఆఫీసర్ తమిళ్ సెల్వి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ ఉద్యమం పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకమని, అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. "శుభ్రతనే దైవత్వం" అనే నినాదాన్ని బలపరచే ఈ కార్యక్రమం బీచ్ శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, డాక్టర్ ఎస్‌బి సాయినాథ్, డాక్టర్ బివి సుబ్బారెడ్డి డాక్టర్ సుజయ్ డాక్టర్ గోపి కృష్ణ ఎన్ఎస్ఎస్ సిబ్బంది వెంకట్, దొరబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### హనుమాన్ యూత్ ఫౌండేషన్..

## క్యాన్సర్ బాధితురాలికి చేయూత



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అయ్యగారి పాలెం గ్రామానికి చెందిన పసుపులేటి మాధవి చర్మ సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండడంతో సోషల్ మీడియాలో కథనం రావడంతో పొదలకూరు హనుమాన్ యూత్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం బాధితురాలి ఇంటికెళ్ళి రూ.14వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మానవత్వంతో దాతలు ఇంకొంతమంది స్పందించి ఆమె ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. అలాగే ఆమె క్యాన్సర్‌ను జయించి, పూర్తి ఆరోగ్యంతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నవరాత్రి ఉత్సవాలు

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో కలిసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నుండి 11వ తేదీ శుక్రవారం వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి శ్రీ రంగ నాయకి అమ్మవారికి తిరుమంజనం సాయంత్రం గం 5.45 నిమిషాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి శ్రీ రంగనాయక అమ్మవారికి ప్రాకారోత్సవం, ఉంజల్ సేవ జరుగుననీ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆ ఆళ్ళ శ్రీనివాసులురెడ్డి, చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున యావన్మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందుకోవాలని వారు కోరారు.

# మహాత్ముడి స్ఫూర్తితోనే పాలన సాగుతుంది

## మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్..



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం మహాత్ముడి స్ఫూర్తితోనే పాలన సాగుతుందని మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్‌అన్నారు. మండల కేంద్రమైన వరికుంట పాడు గ్రామ సచివాలయంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ సికిందర్, మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, బూత్ ఇన్చార్జి పొద మాధవ, గ్రామ అధ్యక్షులు నల్లగొర్ల వెంగళరావు, సుంకర రాధాకృష్ణ,అంద్రా శివరామిరెడ్డి, షేక్. పేరయ్య, చెంచల బొజ్జయ్యలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. అహింసా మార్గంద్వారా ఏదైనా సాధించవచ్చునని ప్రపంచానికి చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి గాంధీజీ అని అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన అహింసా మార్గములో పయనించడమే ఆయనకు నిజమయిన నివాళి అర్పించడమేనని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కావాలని గాంధీజీ కలలు కన్నారని, అయితే దానిని గత వైసిపి ప్రభుత్వం నీరు కార్చటమే గాక, స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించి వాటిని నిర్వీర్యం చేసిందిని ఎద్దేవా చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి గ్రామాలలో అభివృధ్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి,గాంధీ ఆశయాలను ఆచరణలో పెడుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామాలలో స్వచ్ఛత సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తు, గాంధీజీ ఆశయ సాధనాల కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా గాంధీ జయంతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ సిఎస్ సాయి ప్రసాద్ రెడ్డి, పూలమాలలు వేసి మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. గాంధీజీ యొక్క అహింసా సిద్ధాంతాలు మరియు సత్య నిష్ఠలు సమాజానికి ముఖ్యమైన మార్గదర్శకాలు అని, ఈనాటి యువత ఈ విలువలను తమ జీవితాల్లో అవలంబించడం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. అనంతరం, డాక్టర్ సిఎస్ సాయి ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. గాంధీజీ జీవిత విధానం మనందరికీ స్ఫూర్తిదాయకమని, గాంధీజీ చూపిన అహింసా మార్గం ప్రపంచం మొత్తం గుర్తించే మహెూన్నతమైన మార్గం అని అన్నారు. సమాజ నిర్మాణంలో సత్యం, ధర్మం, నిష్ఠలకు ఎంత ప్రాధాన్యం ఉందో గాంధీజీ శిక్షణలు మనకు గుర్తు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ ఏ.ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎన్‌ఓ గోపాల్, డాక్టర్ శ్యాంసుందర్ భగవాన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతి పిత గాంధీ



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతి పిత మోహన్ దాస్ కరంచంద్ మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, సుందర్ రామిరెడ్డి, లాయర్ శ్రీరామ్ గారు, గునుకుల కిషోర్, ఆ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. అహింసకు పరమాత్ముడు, భారతదేశానికి మహాత్ముడు, ఆవేశానికి నిరంకుశుడు, అసహనానికి అంకుశుడు, సత్యమార్గాన్వేషి, ధర్మమార్గ అభినివేసి, మన గాంధీ అని, ఆయన చూపిన బాటలో అందరు నడవాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందర్ రామి రెడ్డి, లాయర్ శ్రీరామ్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, ఏటూరు రవి, ఖరీం, గుర్రం కిషోర్, చంటి, మహేష్, వర్షన్, జనసేన జిల్లా పార్టీ ఆఫీస్ ఇన్‌చార్జి జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత మహాత్మా గాంధీ



**కావలి, మేజర్‌న్యూస్ :** మనదేశంలో రెడ్‌క్రాస్ ఉద్యమ ప్రారంభానికి స్ఫూర్తిప్రధాత మహాత్మా గాంధీజీ అని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్ర ప్రాంగణంలో గాంధీజీ 155 జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ.. 1899 నుండి 1902 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధంలో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించిన రెడ్‌క్రాస్ గటక బృందానికి గాంధీజీ నాయకత్వం వహించారని ఆయన వివరించారు. ఆయన స్ఫూర్తితోనే 1920లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పార్లమెంట్ యాక్ట్ ద్వారా ప్రారంభించబడిందని డాక్టర్ రవి కుమార్ పేర్కొన్నారు. అందుకనే గాంధీజీ విగ్రహాన్ని రెడ్‌క్రాస్ ప్రాంగణంలో ఆవిష్కరించామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు పూనూరు మురళీధర్ రెడ్డి, జమున, స్వర్ణలత, ప్రసాద్, కలికి సాయిపవన్, బి యస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం డిసీపల్లి గ్రామంలోని శివాలయంలో బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సామూహిక రుద్రాభిషేకం, రుద్రహెూమం, తిలతర్పణ పిండ ప్రధాన కార్యక్రమం మాములు జరిగాయి. కార్యక్రమం అనంతరం అన్న దానం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నమాచనూరులో బాపూజీ జయంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిన్నమాచునూరు బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ చూపిన శాంతి బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన కోరారు. అహింస అహింస మార్గమే ప్రపంచ శాంతికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎస్‌డి మస్తాన్, బిజెపిమండల జనరల్ సెక్రెటరీ సడ్డ. రమేష్ రెడ్డి,బి.మురళిరెడ్డి, బీజేవైఎం నాయకులు టి.తిరుపతి నాయుడు, టిడిపినాయకులు కే.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన అండర్-14 బాలబాలికల ఆటల పోటీలలో బోగోలు మండలం బిట్ర గుంట హెూలీ ఫ్యామిలీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పేట్ల ప్రణీత, 6'వ తరగతి చదువుతున్న పీట్ల సుమంత్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ - ఫుట్ బాల్, కోకో, జిమ్నాస్టిక్స్ ఎంపికలలో నెల్లూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు సిస్టర్ ఆంటోనేట్, ప్రధానోపాధ్యాయిని సిస్టర్ గీతా కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు స్టీఫెన్ మార్క్ తెలియజేశారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో గాంధీకి నివాళి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోనే తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం డిప్యూటి తహసిల్దార్ సురేఖ చిత్రపటానికి పూలమాలవేసి నివాళలు అర్పించారు. అనంతరం గాంధీ చేసిన సేవలను వాళ్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీహరి, శంకరయ్య, పోలిరెడ్డి, హరి, రామయ్య, వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీని రద్దు చేయాలి

- మద్యాన్ని, మత్తు పదార్థాలను నిషేధించాలి
- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్
- నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నా



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నూతన మద్యం పాలసీని రద్దుచేసి, మద్యం మత్తులో నుండి ప్రజలను కాపాడాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా మద్యం సీసాలను మహిళలు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.సుకుమారి, షేక్ మస్తాన్ మాట్లాడుతూ మద్యాన్ని, మత్తు పదార్థాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. యువత భవితను మహిళల జీవితాలను నాశనం చేస్తున్న మద్యాన్ని టార్గెట్లు పెట్టి అమ్మడం సిగ్గుచేటు అన్నారు. ఆఫర్లు పెట్టి, షాపులు పెంచి మద్యాన్ని ఏరులై పారించే విధానాలు ప్రభుత్వాలు అవలంబించడం వల్ల మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై దృష్టి పెట్టకుండా ఉచిత పథకాల చుట్టూ రాజకీయాలు చేస్తూ మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూడడం విచారకరమని తెలిపారు. నూతన మద్యం పాలసీని రద్దు చేయాలని, ప్రభుత్వ తీరు మారకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని అన్నారు. మహిళల మీద జరుగుతున్న దాడులకు, అత్యాచారాలకు హత్యలకు మూలమైన మద్యం మత్తు పదార్థాలను అరికట్టాలని అన్నారు. నూతన మద్యం పాలసీ అమలులోకి వస్తే 99 రూపాయలకే మద్యం బాటిల్ విక్రయిస్తామని ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయించడం సిగ్గుచేటని అన్నారు. ఆఫర్లు పెట్టి, షాపులు పెంచి యువత, మగవారి చేత మద్యాన్ని తాపించి వారి ఆయురారోగ్యాలను, మహిళల మాన, ప్రాణాలకు నష్టం కలిగించే నిర్ణయాలు అమలు చేయడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. ఈరోజు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇది మంచి ప్రభుత్వం అని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం కార్యకర్తలు స్టిక్కర్లను అంటిస్తున్నారని అన్నారు. మంచి ప్రభుత్వం అనేటువంటిది ప్రభుత్వ విధానాలను బట్టి, ప్రజలు అభిప్రాయపడాలి కానీ ప్రభుత్వం తమ సొంత డబ్బాని తామే కొట్టుకున్నట్లు ఉంది అని తెలియజేశారు. మద్యం వలన మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వ్యక్తిగతంగా కుటుంబ పరంగా వారి జీవితాన్నే పణంగా పెడుతున్నారని చెప్పారు. తాగిన మత్తులో భార్యకు, బిడ్డకు తల్లికి, చెల్లికి తేడా తెలియకుండా నైతిక విలువలు మరిచి ప్రవర్తిస్తున్నారని అన్నారు. యువత మద్యం మత్తులో మానవతా విలువలు మరిచి ప్రవర్తిస్తున్నారని వారి భవిష్యత్తును కోల్పోయి చరసాలల పాలవుతున్నారని అన్నారు. ఇటువంటి మద్యాన్ని రద్దు చేయాలని అన్నారు. చంద్రన్న ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తయిందని సంబరాలు జరుపుకుంటున్నారని మహిళల యొక్క కన్నీళ్ళతో సంబరాలు ఎలా జరుపుకుంటారని ఈ మద్యం కుటుంబాలలో చిచ్చు పెడుతుందని మద్యపాన నిషేధం అమలు చేసే వరకు మహిళలందరినీ సమీకరించి పోరాటానికి సమాయత్తమవుతామని తెలియజేశారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ వద్ద కు గాంధీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.సంపూర్ణ, షేక్ మహమ్మదా, షేక్ షాహిన్, షకీలా, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, మస్తానమ్మ, సల్మా, షేక్ శిలారమ్మ, భార్గవి, భాగ్యమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అహింసా మార్గంద్వారా ఏదైనా సాధించవచ్చునని

# ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కోవూరు లోని గాంధీ పార్క్‌లో గల గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చునని, భారతదేశానికి స్వాతంత్ర్య సాధించి, మహాత్మా గాంధీ నిరూపించారు. అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. యుద్ధాలు, దండయాత్రలతో కొట్టుక చస్తున్న ప్రపంచం అంతా కూడా నేడు గాంధీ మార్గాన్ని అనుచరిస్తూ శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాయి. అందుకే ఐక్యరాజ్య సమితి గాంధీ పుట్టినరోజు అయిన అక్టోబర్ 2వ తేదీని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించింది. ఇది భారతీయులు అందరూ గర్వించదగిన విషయమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన అహింసా మార్గములో పయనించడమే ఆయనకు నిజమయిన నివాళి అర్పించడం అన్నారు. గ్రామ స్వరాజ్యం కావాలని గాంధీ కలలు గన్నారు. అయితే దానిని గత వైసిపి ప్రభుత్వం నిరుగార్చింది. స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించి వాటిని నిర్వీర్యం చేసింది. ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి గ్రామాలలో అభివృధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, గాంధీ ఆశయాలను ఆచరణలో పెడుతుంది. భారతదేశ దివంగత ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవకు ఒక్కసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. శాస్త్రి నీతి, నిజాయితీ, నిరాడంబరానికి నిలువుటద్దము లాంటివాడు. ఇద్దరు మహనీయులు పుట్టిన అక్టోబర్ 2వ తేదీ భారతీయులకు పవిత్రమయిన రోజు ఈ సందర్భంగా వారి ఇరువురి నివాళులు అర్పిస్తూ వారు చూపిన బాటలో పయనిద్దాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు, కలికి సత్యనారాయణరెడ్డి, ఇందుపూరు మురళీకృష్ణ రెడ్డి, గొర్రెపాటి నరసింహ, మరుబోయిన వెంకటేశ్వర్లు, సప్పరం వెంకటేశ్వర్లు, ఖలీల్, గుంజి శ్రీహరి, తాళ్ళపాక లక్ష్మయ్య, కాకి భగవాన్, మధన్, బాబు, భీమవరం శ్రీనివాసులు, గమిడి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీకి ఘనంగా నివాళులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని మదీనా వాచ్ కంపెనీ అధినేత షేక్ ఇంతియాజ్ కోరారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల గాంధీ బొమ్మ విగ్రహానికి వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ నేటి యువత ఆదర్శం తీసుకుని పనిచేయాలన్నారు. దేశ స్వాతంత్రంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. అదేవిధంగా క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ కీలక పాత్ర పోషించి దేశం కోసం ఎంతో శ్రమ పడ్డారని తెలిపారు. 36 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ షేక్ రసూల్ మాట్లాడుతూ.. గాంధీజీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఎన్నో ఉద్యమాలు గాంధీజీ కీలక పాత్ర పోషించి దేశాన్ని కాపాడారని తెలిపారు.

## విఆర్‌ఓపై చర్యలు తీసుకోండి..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే అయ్యగారిపాలెం గ్రామానికి చెందిన మొగల్లూరు వెంకటేశ్వర్లు అనే రైతు భూమిని ఆ గ్రామ విఆర్‌ఓ అయినా పేరయ్య అదే గ్రామానికి చెందిన మరొక రైతు వద్ద లంచం తీసుకుని వారికి చెందేలా 1బిలో మార్చివేశాడని, అదేమని అడిగితే మార్చిన దాన్ని వదిలెయ్యి నీకు కూడా వేరే వాళ్ళది ఎవరో ఒకరిది కలుపుతాను, కానీ దానికి డబ్బులు ఖర్చు అవుతాయని చెప్పాడని మంగళవారం పొదలకూరు మండల రెవిన్యూ అధికారికి ఆవేదన వ్యక్తం చేసి, విఆర్‌ఓ పై తగు చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేయటం జరిగింది. ఇది విన్న మండల రెవిన్యూ అధికారి విచారణ చేయించి రైతుకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు మొగల్లూరు వెంకటేశ్వర్లు బుధవారం కలెక్టర్‌ని కూడా కలిసి తనకు విఆర్‌ఓ పేరయ్య మీద పిర్యాధు చేస్తామని చెప్పుకొచ్చారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా కార్యాలయంలో నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. గాంధీజీ అహింస, సత్యం అనే ఆయుధంతోనే తన అహింసను వీడి అహింస మార్గంలోని ఆయన పయనించారు. నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని ఆయన కన్న కలలను నెరవేర్చేందుకు గదులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్గాకు వచ్చిన యాత్రికులకు అన్నదానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి గంధ మహోత్సవాలకు వచ్చిన భక్తులకు యాత్రికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెయిన్ బజార్ వద్ద నగారాఖాన సెంటర్ సమీపంలోని రాజా వెంకటేశ్వర్లు కుమారులు రాజా శ్రీనివాసులు రాజా సుధీర్ రాజా బాలాజీలు దర్గాకు వచ్చిన యాత్రికులకు భోజన ప్యాకెట్లను అందజేశారు అలాగే మెయిన్ బజార్‌లోని మరి కొంతమంది బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## సాగరంలో ఘనంగా గాంధీ జయంతి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటంలో శాంతి, అహింస తత్వంతో మహాత్మ సలిపిన ఉద్యమాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లైబ్రేరియన్ నారాయణరావు, జన విజ్ఞాన నాయకుడు వేమ పెంచలయ్య, ఉపాధ్యాయుడు రహమతుల్లా, సిఆర్పి మహబూబ్ బాషా, తపాలా ఉద్యోగి రహమతుల్లా, గాడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి కార్యాలయంలో గాంధీ, శాస్త్రిల జయంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని వైసిపి కార్యాలయం (మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికార్యాలయం)లో బుధవారం గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీచిత్రపటానికి మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత గాంధీజీతోపాటు భారత రెండవ ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను కూడా నిర్వహించారు. లాల్‌బహుదూర్‌శాస్త్రి చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ.. నాజీవితమే నాసందేశం అని అహింసామార్గంలో పయనించి భారతదేశ స్వాతంత్ర్యం సాధించారని, గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచ మంతా శాంతి, సౌభ్రాతృత్వాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. స్వాతంత్ర్యో ద్యమ చరిత్రలో విదేశీవస్తువుల బహిష్కరణకు పిలుపునివ్వడంతో భారతీ యులు ఖాదీదుస్తులు ధరించారని, ఆయన జయంతిని భారతఖాదీదినోత్సవంగా కూడా జరుపుకుంటున్నామని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. భారతదేవానికి స్వాతంత్ర్యం వచ్చాక ముఖ్యమంత్రిగా నిరాడంబర జీవితం గడిపిన లాల్‌బహుదూర్‌శాస్త్రి పండిట్‌జవహర్‌లాల్



మంత్రివర్గంలో రైల్వేమంత్రిగా పనిచేశారని, నెహ్రూమరణానంతరం ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించి దేశంలో ఆహారకొరత లేకుండేలా జైజవాన్, జైకిసాన్ నినాదాంతో దేశాన్ని ఒక్కత్రాటిపై నడిపారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నందవరం ప్రసాద్, ప్రతాప్, పూనూరు రమేష్‌రెడ్డి, జమ్రు తదితరులు పాల్గొన్నారు.

# కరటంపాడులో ఉపాధిహామీగ్రామసభ






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులో బుధ వారం మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంకు సంబం ధించి గ్రామసభ సర్పంచ్ పూనుగుంటరేవతి అధ్యక్షతన నిర్వహించగా జిల్లా నీటినిర్వహణాసంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.గంగాభవాని హాజరయ్యారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో పిడి గంగాభవాని ప్రసంగించారు. కరటంపాడు గ్రామపంచా యతీకి 75లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించామన్నారు. ఈనిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గ్రామస్థులను కోరారు. పండ్లతో టలు, పూలతోటలు, ఫారంఫాండ్స్, గట్టువెంబడి చెట్లు, రైతుల పొలాలకు మట్టితోలడం, తదితర పనులకు ఈనిధులు వినియోగించుకోవాలన్నారు. ప్రతి కూలీకి 100రోజుల పనిదినాల లక్ష్యాన్ని సద్వినియోగం చేసుకుంటే వారికి ఉపాధితోపాటు గ్రామంలో మౌళికవసతులు సమకూరుతాయని, సిసిరోడ్లు, డ్రైన్‌లు, కల్వర్టులు, ప్రభుత్వ భవనాలు సమకూరుతాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు పాల్గొని ప్రసంగించారు. జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం బహుళ ప్రయోజకర మన్నారు. సర్పంచ్ రేవతి మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికిగాను తమ పంచాయతీకి ఎన్‌ఆర్‌యిజిఎస్ ద్వారా అవసరమైన పనుల కోసం ప్రణాళికలు రూపొందించుకొని అమలుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధిహామీపథకం మండల ఏపివో ఎం.శిరీష, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి బి.నరశింహులు, ఉపాధిహామీపథకం క్షేత్రసహాయకుడు ఏసిపోగు బాబు, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సన్మానాలు






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గాంధీజయంతి సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతహీసేవా కార్యక్రమ ముగింపు సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంతో్శ్రమకోర్చి పారిశుద్య విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్యకార్మికులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పారిశుధ్యమెరుగు కార్యక్రమం నిర్వహించి శుభ్రం చేశారు. ఈసందర్భంగా గాంధీజీ జయంతి గురించి, గాంధీజీ గురించి. స్వచ్ఛతహీసేవ కార్యక్రమం గురించి అధికారులు, నాయకులు వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏయిలు జూపల్లి ప్రసాద్, వరలక్ష్మి, ఆర్‌ఐ షాజహాన్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, స్వచ్ఛందసంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, పలువురు నాయకులు, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఏ ఎస్ పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బి.పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ చేసిన సేవలను స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సి.శ్రీనివాసులు సీనియర్ సహాయకులు మనోహర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాసిల్దార్ కార్యాలయం ఏఎస్ఓ రాజేంద్ర వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపాడులో మహాత్మా గాంధీకి నివాళులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో బుధ వారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సచి వాల యాల్లో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. సత్యాగ్రహమే ఆయు ధంగా, అహింసా మార్గంలో కోట్లాది మంది భారతీయులను నడిపించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా జరిపారు. మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసరావు, తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సురేంద్ర మండలంలోని పలు సచివాలయాల్లో కూటమి నాయకులతో కలిసి ఈ జయంతి వేడుకలను నిర్వహించారు.

## యునైటెడ్ గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చి 13వ వార్షికోత్సవం



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం పొదలకూరులోని నేతాజీ నగర్ లో ఉన్న యునైటెడ్ గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చి 13వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ రాజశేఖర్ దాసరి అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో లోన్ స్టార్ చర్చి పాస్టర్ ఐఎస్ బెనహర్ బాబు వాక్య పరిచర్య చేశారు. తొలుతుగా క్వయర్ లీడర్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో చక్కటి క్రైస్తవ గీతాలు ఆలపించారు. అనంతరం బెనర్ బాబుని ఆత్మీయ సన్మాన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులుమోహన్ రావు, రమణారావు, ప్రేమ్ రాజ్, శ్యామ్ సన్ బాబు, టోనీ, నరేంద్రబాబు, దీపక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీజయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో బుధవారం మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీరాములు, ప్రధానకార్యదర్శి కె.సుధాకరరావు, గౌరవాధ్యక్షుడు వై.రమ ణయ్య, ఏ.శ్రీరామమూర్తిలు ప్రసంగించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ జరిపిన అహింసా పోరాటాలు, లాల్‌బహుదూర్ శాస్త్రి ప్రధానిగా దేశానికి అందించిన సేవలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక, యూటిఎఫ్ నాయకులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు గాంధీజీ : ఎస్పీ కృష్ణ కాంత్

## పోలీస్ కార్యాలయంలో గాంధీకి ఘన నివాళులు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతినీ పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఇతర దేశాలలో భారతదేశం గొప్పతనం గురించి తెలియజేసిన నాయకుడు గాంధీజీ అని చెప్పారు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు, అహింసా ఆయుధంగా బ్రిటిష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి భారతదేశంకు స్వాతంత్ర్యంను అందించి, చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా, మహాత్ముడుగా, జాతిపితగా నిలిచిన మహనీయులు అని చెప్పారు. ప్రజలందరూ ఆదరించే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు "మోహన్ దాస్ కరంచంద్ గాంధీ", గుజరాత్‌లోని పోర్ బందర్లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబములో జన్మించి, సత్యం, అహింసా మార్గంలో ప్రయాణించి, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలుగా మలుచుకొని అత్యధికముగా మానవాళిని ప్రభావితము చేసిన రాజకీయ నాయకులన్నారు. అందరూ మహాత్ముల జీవిత చరిత్రలు చదవాలని సూచించారు. నాటి వారి కృషి ఫలితమే నేడు స్వేచ్ఛా జీవనం, నేడు వారి 'జయంతి' సందర్భంగా ఆయన చేసిన ఉద్యమాలు, సంస్కరణలు కొనియాడారు. ఇవి అందరకీ ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో మనమందరం ముందుకు సాగాలని సూచించి ఆ మహావీరునికి నమస్సుమాంజలు అర్పించుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811


# రాష్ట్ర భాషోద్యమ సంస్థ ఆధ్వర్యంలో కాంతారావుకు ఆత్మీయ సన్మానం



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో హిందీ మాధ్యమిక, ప్రాథమిక, శారదా, విశారద, ప్రవీణా తదితర హిందీ పరీక్షలకు పెట్టింది పేరు పిఎల్ కాంతారావుని రాష్ట్ర భాషోద్యమసంస్థ జిల్లా అధ్యక్షులు ఏ.మునీంద్రబాబు అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని ఎస్ఎల్బిఏ సంస్థ ఆధ్వర్యంలో పిఎల్ కాంతారావు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు నగరంలోని పౌర మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి హిందీ పండిట్లో హిందీ అధ్యాపకులు హిందీ టీచర్లు పాల్గొని పిఎల్ కాంతారావుకు ఒకే పూలమాల శాలువాలతో ఘన సన్మాన నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పియల్ కాంతారావు మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రావీణ్యమైనది.. ప్రాధాన్యమైనదని, ఈరోజు ఈ కార్యక్రమంతో నా జీవితం ధన్యమైంది అనుకుంటున్నానే ఆనందభాష్పాలు రాల్చారు. సభాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మునీంద్ర మాట్లాడుతూ హిందీ నెల్లూరులో హిందీ అంటే కాంతారావు, కాంతారావు అంటే హిందీ అని చెప్పుకుంటారని కొని ఆడారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన ముగ్గురు ఉపాధ్యాయురాలను టీవీ సుధావాణి, నాగేశ్వరి, లక్ష్మీ ప్రసన్నకు అసోసియేషన్ తరపున మెమొంటో పూలమాల శాలువాతో ఆత్మీయ సన్మాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే అబ్దుల్ ముజీబ్, అజ్మతుల్లా, అనిల్ బాబు, సుధా వాణి, సరళ కామేశ్వరి, బాషా, హెప్సిబా, సరళ, కల్పన, నళిని తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మహాత్మునికి ఘన నివాళి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్ఓ లవన్న పాల్గొని జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్ఓ లవన్న, కలెక్టర్ కార్యాలయ శిబంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా కొన్ని గంటలపాటు నిలుపుదల చేయనున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 33 కెవి లైన్‌లో మరమ్మతులు కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా అంతరాయం ఏర్పడనుంది. నిలుపుదలకు గ్రామ ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

# సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన కమిషనర్



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల లోని సోమేశ్వర ఆలయాన్ని రాయలసీమ దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ బుధవారం సందర్శించారు. ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ్ కుమార్, అర్చకులు అధికారికి స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఆయన విచ్చేశారు. ఆలయానికి సంబంధించిన బ్లూ ప్రింట్ మ్యాప్‌ను ఆయన పరిశీలించారు. పునర్నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికారి తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, ఆలయ ఏఓ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ కార్యక్రమం తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం తహసిల్దార్ ఎం.సుభద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని యూనియన్ రోడ్‌లో ఎండియు వాహనం ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందిస్తున్న తీరును ఆమె పరిశీలించారు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులు అందుతున్నాయ లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వెంకట్ జాఫర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి మానసా దేవి దసరా మహోత్సవాలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయంలో గురువారం నుంచి మానసా దేవి దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుం దని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. గురువారం అమ్మవారిని శైలపుత్రి అలంకారంలో, శుక్రవారం బ్రహ్మచారిని అలంకారంలో, శనివారం చంద్ర గంట అలంకారంలో, ఆదివారం కోష్మాండదుర్గ అలంకా రంలో, సోమవారం స్కందమాత అలంకారంలో, మంగళవారం కాత్యాయని అలంకారంలో, బుధవారం కాలరాత్రి అలంకారంలో, గురువారం మహాగౌరీ అలంకారంలో, శుక్రవారం సిద్ధిధాత్రి అలంకారంలో, శనివారం మానసా దేవి అలంకారంలో అమ్మవారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ దసరా మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలను పొందాలని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

# సాయిబాబాకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పూజలు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని దంపూరు గ్రామంలో వెలసియున్న సాయిబాబా మందిరంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సాయిబాబా ఆలయ 16వ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సాయి బాబాకు పూజల నిర్వహించి హారతి పట్టారు. కోవూరు నియోజకవర్గ ప్రజల పట్ల ఎప్పుడు సాయిబాబా ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు విజయరాఘవన్, రాంప్రసాద్, శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం నేరుగా ప్రాణదానం : డాక్టర్ శ్రావణ్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం చేయడం మరొకరికి నేరుగా ప్రాణదానం చేయడమేనని ఆత్మకూరులోని అభిరామ్‌మల్టీస్పెషాలిటి హాస్పిటల్ మేనేజింగ్‌డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మెన్, అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్‌ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గాందీజయంతి సందర్భంగా ప్రతిఏటాలాగే ఈదపాకూడా బుధవారం అభిరామ్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోవాబ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో 55మంది 55యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. డాక్టర్ శ్రావణ్ కూడా రక్తదానం చేశారు. గత 12సంవత్సరాల్లో 20రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి 1800యూనిట్ల రక్తాన్ని సేకరించామని డాక్టర్ శ్రావణ్ పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు తమవంతుగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు నిలవాలని, అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దీప్తిమేకపాటి, హాస్పిటల్ పిఆర్‌వో మహేష్, హాస్పిటల్ సిబ్బంది, వివిద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత బాపూజీ ఆశయాలు అందరికీ ఆదర్శం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యోద్యమనేత, అహింసా సిద్ధాంతకర్త, గ్రామస్వరాజ్యం కోసం తపించిన మహాత్మాగాందీ ఆశయాలు దేశ ప్రజలకు ఆదర్శవంతమని ఆత్మకూరు తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. బుధవారం గాందీ జయంతి సందర్భంగా స్థానిక తహశిల్దారు కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి ఆత్మకూరు మున్సిపల్, రూరల్‌మండల తెలుగుదేశం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్‌వారి పాలనలో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న భారతీయులకు స్వాతంత్ర్యం సాధించాలన్న లక్ష్యంగా గాందీజీ అహింసా ఆయుధంగా పోరాటాలు సాధించారని, విదేశీవస్తువులను బహిస్కరించి అందరిచేత ఖాదీదుస్తులు ధరింపజేశారని వారు పేర్కొన్నారు. గ్రామస్వరాజ్యం కోసం, మురికివాడల పారిశుధ్యమెరుగుకోసం ఆయన తీవ్రంగా శ్రమించారని వారు వివరించారు. గాందీజీ ఆశయాలమేరకు తెలుగుదేశం ప్రభుత్వం స్వచ్ఛతహీసేవా కార్యక్రమం అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, గంధళ్ళ వేణు, టిడిపి నాయకులు గోరీషబ్బీర్, తోడేటి వెంకటయ్య, దాసరి బాలకృష్ణ, ప్రవీణ్, కొప్పోలు చిన్నపురెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహింసాసత్యాగ్రహంతో స్వాతంత్ర్యపోరాటం సాగించిన గాంధీజీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాందీ అహింస సత్యాగ్రహంతోనే భారతస్వాతంత్ర్యపోరాటం సాగించి బ్రిటిష్‌వారినుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాందీజయంతి సందర్భంగా మండలపరిషత్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ గ్రామస్వాతంత్ర్యం కోసం కలలు కన్నారని, మురికివాడల పారిశుధ్యానికి తపించారని, ఆయన ఆశయాలు ఆదర్శవంతమని కేతా పేర్కొన్నారు. గంధీజీ ఆశయసాధనలోభాగంగానే ప్రభుత్వం స్వచ్ఛతహీసేవ కార్యక్రమం నిర్వహిస్తుందని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, ప్రసాద్, ఇతర సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో జాతీయస్థాయికి ఆత్మకూరు విద్యార్థి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎస్.విగ్నేష్ అనే విద్యార్థి కరాటే పోటీల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అండర్-19 స్కూల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొన్న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 7వతరగతి విద్యార్థి విగ్నేష్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గత మూడేళ్ళుగా విగ్నేష్ వివిద స్థాయిల్లో కరాటే పోటీలకు హాజరవుతూ ప్రతిభ చూపి విజయం సాధిస్తున్నాడు. ఉదయగిరి-1 మండల విద్యాశాఖాధికారి టి.శ్రీనివాసులు-పద్మావతి దంపతుల మనుమడైన విగ్నేష్ డిసెంబర్ 27 నుండి 30వ తేదీవరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌స్టేడియంలో జరుగనున్న జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. విగ్నేష్ రాణించేందుకు దోహదపడిన గురువు వాసుకు శ్రీనివాసులు-పద్మావతిలు ధన్యవాదాలు తెలిపారు. తమ మనుమడు కరాటేలో అత్యంత ప్రతిభ చూపుతూ వివిద స్థాయిల్లో విజయుడై జాతాయస్థాయికి ఎంపికకావడం అత్యంత సంతోషకరంగా ఉందని వారు పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యుల సహకారంతో, కోచ్ అందించిన శిక్షణతో తాను జాతీయస్థాయిలో కూడా విజయం సాధిస్తానని విగ్నేష్ విశ్వాసం వ్యక్తం చేశాడు.

# రవాణా కార్యాలయంలో గాంధీజయంతివేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రవాణా ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో గాందీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాందీజీ చిత్రపటానికి రాములు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసాసిద్ధాంతంతో స్వాతంత్ర్యసమరంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన కీలక వ్యక్తి గాంధీజీ అని, అహింసా ఆయుధంగా బ్రిటిష్‌వారిని గడగడలాడించారని రాములు పేర్కొన్నారు. పేదరికనిర్మూలన, మురికివాడల పారిశుధ్యం మెరుగు కోసం ఆయన తపించారని, గ్రామస్వరాజ్యంకోసం తీవ్రంగా శ్రమించారని రాములు వివరించారు. ఈసందర్భంగా అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.